ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 262-L (NS)**

**Code No. : 262-L (NS)**

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು — ಸಮಾಜ ವಿಜ್ಞಾನ (ಐಚ್ಛಿಕ ವಿಷಯ)

# FACILITATING LEARNING — SOCIAL SCIENCE (OPTIONAL)

(తెలుగు భాషాంతర)
(Telugu Version)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**
**(New Syllabus)**

ದಿನಾಂಕ : 08. 06. 2017 ]
Date : 08. 06. 2017 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము – I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. సమాజ అధ్యయనం సమాజ విజ్ఞానం అగుటకు ఖచ్చితమైన ఆధారం
   (A) ఆధునిక యుగంలో సర్వం విజ్ఞానమయం
   (B) ఇదికూడా విజ్ఞానపు ఒక శాఖ
   (C) విజ్ఞానం అను పదం పిల్లల్ని ఆకర్షిస్తుంది
   (D) విషయాంశాన్ని వైజ్ఞానిక పద్ధతిలో అధ్యయనం చేయును

2. 'భారతదేశం లౌకిక దేశం' ఎందుకనగా
   (A) దేశపు చట్టాలు మరియు శాసనాలు మతప్రమేయ రహితమైనవి
   (B) మనది కులరహిత దేశం
   (C) చట్టాలు వేర్వేరు మతాలకు వేర్వేరుగావున్నాయి
   (D) మతచట్రంలోనే చట్టం రూపించుబడింది

3. భూగోళశాస్త్రం తరగతిలో భూచిత్రపటంలో ఒక నిర్ధిష్టమైన స్థలాన్ని గుర్తించడాని తోడ్పడు అంశం

(A) ఊహారేఖ    (B) అక్షాంశాలు-రేఖాంశాలు

(C) వలయాలు    (D) దిక్కులు

4. తరగతి ఉపాధ్యాయులకు బెంజిమన్ బ్లూమ్‌గారి పరిష్కరింపబడ్డ వర్గీకరణ ఎందుకు ఉపయోగపడునంటె

(A) పిల్లల్ని బడికి తీసుకురావడానికి

(B) నిర్మాణ వాదంను బోధించుటకు

(C) అభ్యసనా అనుభవాలను రూపించుటకు

(D) అభ్యసన సాధనకు

5. 5E విధానపు పాఠ్యప్రణాళిక ( Lesson plan ) కింది ఏ తత్వంపై ఆధారపడియున్నది

(A) అనుభవాత్మక    (B) నిర్మాణాత్మక

(C) తులనాత్మక    (D) దార్శనిక

6. P.P.T. ప్రదర్శన అలవరించుట : I.C.T. యొక్క ఉపయోగితం : గ్రామపంచాయతి సభ్యులతో సంవాదం : ...................... .

(A) పురాతత్వ వనరులను ఉపయోగించుకొనుట

(B) ఉపాధ్యాయుల కొరతను అధిగమించుట

(C) సమాజపు సంపన్మూలాలను ఉపయోగించుకొనుట

(D) మూల్యాంకనం ఉపయోగితం

7. 'రాష్ట్ర మార్గదర్శక సూత్రాలు' గురించి నేర్చుకున్నతరువాత, దినపత్రికలో మరికొంత క్రొత్త అంశాలను విద్యార్థి గమనిస్తాడు. ఇటువంటి జ్ఞానం దేనికి సంబంధించింది అనగా

(A) యాంత్రిక జ్ఞాన స్మరణ    (B) జ్ఞానపు విస్తరణ

(C) కంఠస్థ అభ్యసన    (D) అక్షరజ్ఞానం

8. 'KEN-ధ్వని' సంపన్మూల కెంద్రం, బెంగళూరు వాచే ప్రకటింపబడు త్రైమాసిక పత్రిక ఏదనగా

(A) గోడతేరు    (B) శిక్షణవార్తె

(C) మకరంద    (D) నిరంతర

9. నిర్మాణాత్మక మదింపుయొక్క ప్రముఖ లక్ష్యం
   (A) నిరంతర తిరుగు వివరాలతో ( Feedback ) అభ్యసనం మెరుగుపరచుట
   (B) సాధనయొక్క నాణ్యతా స్థాయిని గ్రహించుట
   (C) చదివే అలవాటు పెంచుట
   (D) తల్లిదండ్రులకు నివేదికలు అందివ్వటం

10. ఇంటి పని విద్యార్థులే తమంతకుతాయు చేసే విధంగావుండాలి.
    అవి పాఠ్యపుస్తకానికి అనుగుణంగా వుండాలి.
    — ఈ నిర్వచనాలు
   (A) రెండూ సరైనవే (B) మొదటిది సరైనది, రెండనది తప్పు
   (C) మొదటిది తప్పు, రెండవది సరి (D) రెండూ తప్పు

## భాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. "భూగోళంలేని చరిత్ర చిత్రంలేని చట్రం వంటిది" ఈ నిర్వచనాన్ని సమర్థించండి.

12. "పౌరనీతిని పుస్తకాలద్వారా నేర్చుకోలేము" ఈ నిర్వచనాన్ని సమర్థించండి.

13. "ఉపాధ్యాయులు తరగతిలో పిల్లల సాహిత్యం ఉపయోగించడంవల్ల అభ్యసనం పటిష్టమవుతుంది" ఈ నిర్వచనాన్ని స్పష్టంచేయండి.

14. మీరు సమాజ విజ్ఞాన తరగతిని నిర్వర్తించునపుడు గుర్తుంచుకోవాల్సిన అంశాలేవి ?

15. ICT మరియు సమాజ విజ్ఞాన అభ్యసనాన్ని కలిపే అంశాలను నిరూపించండి.

16. కుటుంబంయొక్క సన్నివేశాన్ని గమనించి లేదా ఆధారంగా విద్యార్థికి ఇంటిపని ఇచ్చినపుడు విద్యార్థిలో కలిగెడి అభ్యసనా మార్పులను విశ్లేషించండి.

17. నిరంతర సమగ్ర మూల్యాంకనంయొక్క అనుష్ఠానంలో ఎదురగు ఏవేని రెండు సవాళ్ళను గుర్తించి, పరిహార క్రమాలను సూచించండి.

18. ప్రత్యేక సామర్థ్యంగల విద్యార్థులకె ప్రత్యేకమైన పాఠ్యప్రణాళిక ( Lesson plan ) తయారుచేయడం అవసరమా ? చర్చించండి.

## భాగము – III

కింది ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి మాత్రం ఒక పేజీకి మించకుండ జవాబు రాయండి : 8 × 5 = 40

19. సమాజ విజ్ఞానం అభ్యసనపై విద్యార్థులకుగల నిరాసక్తిని నివారించుటకు పరిహారక్రమాలను సూచించండి.

*లేదా*

చరిత్ర-పౌరనీతి-భూగోళం వీటినడుమగల అంతర్ సంబంధాన్ని స్పష్టంచేయండి.

20. 'భూగోళశాస్త్రం జనులమధ్య మరియు స్థలాల మధ్యగల సంవహనం.' వివరించండి.

*లేదా*

జనసాంద్రత ఆసియా అంతటా ఒకేలా లేదు ఎందు వల్ల ? వివరించండి.

21. మీకిష్టమైన ఏవేని రెండు యూనిట్లకు మనోచిత్రాన్ని తయారుచేయండి.

*లేదా*

మీకిష్టమైన ఏవేని రెండు యూనిట్లకు కాలరేఖను గీయండి. (స్కేలును అనుసరించండి)

22. సముదాయ ఆధారిత బోధన ఏవిధంగా ఉపయోగకరం ? విశ్లేషించండి.

*లేదా*

'భారతదేశంలో ఓటువేయుట తప్పనిసరి' ఈ విషయాన్ని విషయ విశ్లేషణా మాదరిలో మీరు ఎలా వర్తింపచేసుకోగలరు ? విశ్లేషించండి.

23. సమాజ విజ్ఞాన తరగతిలో దృక్-శ్రవణ పరికరాల ఉపయోగాలను వివరించండి.

*లేదా*

సమాజ విజ్ఞాన సంపన్మూల గదియొక్క ప్రాముఖ్యతను వివరించండి.

24. సమాజ విజ్ఞాన బోధనలో విషయ అభ్యసనకు మ్యాప్/చిత్రపటాలు ఏవిధంగా ఉపయోగించబడును ? స్పష్టంచేయండి.

*లేదా*

వివిధ రకాల కళారూపాలను సమాజ విజ్ఞానంలో మీరెలా ఉపయోగించుకోగలరు.

25. అనెక్‌డోటల్ రికార్డుల తయారీకి ఇవ్వబడ్డ మార్గదర్శకాలయొక్క ఉపయోగాలను గుర్తించండి (నిర్ధరించండి)

*లేదా*

ప్రత్యేక సామర్థ్యంగల విద్యార్థులను మూల్యాంకనం చేయునపుడు శిక్షయొక్క అవసరం ఉందా పరిశీలించండి.

26. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో ఉపయోగింపదగు సాధనాలను వివరించండి.

*లేదా*

నిరంతర సమగ్ర మూల్యాంకనం, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని కొలుచుటకు ఏవిధంగా సరైనదో నిర్ధరించండి.